ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 324 | పేజీలు: 6 | వెల: రూ.3/- | బుధవారం 4 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను
# ప్రజల్లోకి తీసుకెళ్లాలి
## కలెక్టర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి: సీఎం





ప్రభుత్వ పథకాలపై
ప్రజలకు అవగాహన కల్పించాలి

ప్రతి పథకానికి ఫేస్ రికగ్నేషన్ ద్వారా అమలు

సాంకేతికతతో అనర్హులను గుర్తించాలి

మెడికల్ కళాశాలల సేవలు
ప్రజలకు అందేలా చూడాలి

99 రోజుల ప్రణాళికపై పలు సూచనలు

కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లను భాగస్వాములను చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచులు, ఛైర్మన్లు, కార్పొరేటర్లు, మేయర్లు అందరికీ జిల్లా కేంద్రాల్లో ఒక రోజు శిక్షణకార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. వారి విధులు, బాధ్యతలకు సంబంధించి అవగాహన కల్పించడంతో పాటు ప్రింటెడ్ మెటీరియల్ వారికి అందించాలన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సుకు హాజరైన ..మిగతా 2లో



## ప్రభుత్వ ఆలోచనలు,
## ప్రజల ఆకాంక్షల మేరకు
# పనిచేయండి
### కలెక్టర్లకు మంత్రి పొంగులేటి హితవు

**హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు జిల్లా కలెక్టర్లు అంకితభావంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన పలు జిల్లాల కలెక్టర్లు మంగళవారం సచివాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాల పాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రి వారికి కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో జోగులాంబ గద్వాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి. ఐఏఎస్ అధికారుల కెరీర్‌లో జిల్లా కలెక్టర్లుగా పనిచేయడమే అత్యంత కీలకమైన అవకాశం. ఈ సమయంలో ప్రజలతో నేరుగా మమేకమైతే క్షేత్రస్థాయి సమస్యలపై పూర్తి అవగాహన వస్తుంది. ఈ అనుభవమే మీ భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ..మిగతా 2లో

## ముగిసిన అరుదైన
# చంద్రగ్రహణం
### తిరిగి తెరుచుకున్న శ్రీవారి ఆలయం



ఆకాశంలో కనువిందు చేసిన సంపూర్ణ చంద్రగ్రహణం

రక్త వర్ణంలో దర్శనమిచ్చిన చందమామ

భారత్‌లో చంద్రోదయం తర్వాత కనిపించిన గ్రహణం

గ్రహణం సందర్భంగా పలు ఆలయాల మూసివేత

చంద్రగ్రహణం కారణంగా మూతపడిన తిరుమల ఆలయం

ఆలయ శుద్ధి అనంతరం దర్శనాలు పునఃప్రారంభం

2లో..

# ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు



పరస్పర దాడులతో దద్దరిల్లుతున్న పశ్చిమాసియా

ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు

టెహ్రాన్ లక్ష్యంగా ఇజ్రాయిల్ బాంబుల దాడి

కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్-రేజా హతమైనట్లు ప్రకటన

ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడి

**టెహ్రాన్,మార్చి 3 (ప్రభాత ఉదయం)**

ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. వరుస బాంబు దాడులతో దద్దరిల్లుతున్నాయి. పశ్చిమాసియాలో నాలుగో రోజు కూడా దాడులు, ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ మిసైళ్లతో విరుచుకుపడుతోంది. ఇరాన్ రాజధాని నగరం టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులను ఉధృతం చేసింది. సోమవారం రాత్రి పక్కా ఇంటిలిజెన్స్ సమాచారంతో టెహ్రాన్ ..మిగతా 2లో

## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా
# విద్యుత్ ప్రణాళిక

రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్

ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్ నమోదు

వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

మంగళవారం ఒక్కరోజే 18,139 మెగావాట్ల డిమాండ్‌ను తెలంగాణ ప్రభుత్వం నెరవేర్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్‌ను నమోదు చేసుకుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వేసవి కాలం నేపథ్యంలో విద్యుత్ వినియోగం గరిష్ఠంగా ఉంటుందని.. అందుకు తగిన అవసరాల కోసం ముందస్తు ప్రణాళికలు ..మిగతా 2లో





## ఖజానా ఖాళీ పేరుతో
# హామీలకు ఎగనామం
### సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

అప్పు చేయకుండా పూటగడవని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఇప్పుడు రాష్ట్ర ఖజానాలో డబ్బు లేదంటూ హామీల అమలుకు తప్పించుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కేంద్రమంత్రి లేఖలో తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలతో పాటు 420 హామీలను ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారని తెలిపారు.ఖజానా ఖాళీ అన్న ..మిగతా 2లో



## హోర్ముజ్ జలసంధి వద్ద నిలిచిపోయిన
# 37 భారత నౌకలు

జలసంధిని మూసివేసిన ఇరాన్

పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్, సమీప ప్రాంతాల్లో నిలిచిన నౌకలు

2లో..

# 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 99 రోజుల ‘ ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక‘ కార్యక్రమానికి సంబంధించిన ప్రధాన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సులో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, వేంనరేందర్ రెడ్డి, చిన్నా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు.

పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ బదులు సోలార్ పంప్ సెట్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలి.. సోలార్ మోటార్లతో కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించాలి. ఇళ్లపైన సోలార్ ప్లాంట్లు అమర్చుకోవడం.. సోలార్ విద్యుత్ వాడుకోవటం తో పాటు గ్రిడ్ కు కనెక్ట్ చేయడం ద్వారా వచ్చే ఆదాయంపై అన్ని గ్రామాల్లో విద్యుత్ శాఖ అవగాహన కల్పించాలన్నారు. గ్రామ, వార్డు సభల్లోనూతనంగా ఇచ్చిన రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఉచిత బస్సుప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్లబ్ధిదారులవివరాలు తెలియజేయాలి. వాటితో గ్రామ, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి కలిగిన లబ్ధిని ప్రజలకు వెల్లడించాలని సిఎం కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఉన్న 35 ప్రభుత్వమెడికల్ కళాశాలల సేవలు ప్రజలకు అందేలా చూడాలి. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఇతర స్థానిక వైద్య సంస్థలుప్రభుత్వమెడికల్కళాశాలలకేరిఫర్ చేయాలి.. మెడికల్ కళాశాలల్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, వైద్య విద్యార్థులు, వైద్యులు, ప్రొఫెసర్లు ఉన్నారు.. వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వపథకం లబ్ధిదారుల ముఖ గుర్తింపు చేపట్టాలి.. అర్హులకు కచ్చితంగా లబ్ధి జరగాలి. అదే సమయంలోఅనర్హులు లబ్ధి పొందకూడదు. ఆసరా పింఛన్లలో ముఖ గుర్తింపు చేపట్టడంతో 3 లక్షల మంది అనర్హుల పేర్లు తొలగించగలిగాం అని అన్నారు. సాంకేతికతను సరిగా వినియోగించుకోకపోవడంతోనే ఇంత పెద్ద సంఖ్యలో అనుచిత లబ్ధి పొందారు. రవాణా శాఖ డాటా ఆన్‌లైన్ పూర్తి చేయాలి. పాఠశాలలుబస్సులు, ఇతరవాహనాలకు ఫిట్‌నెస్ పరీక్షలుసక్రమంగానిర్వహించాలి. ఆర్టీసీ బస్సుడ్రైవర్లతో పాటు లారీలు, ఇతరసరకురవాణావాహనాలడ్రైవర్లకు కంటి పరీక్షలునిర్వహించాలి. ఎక్కువ సంఖ్యలో డ్రైవర్లు కలుసుకునే చోట్లనే ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరీక్షలునిర్వహించాలి..

రహదారులపై భారీ స్థాయిలో గుంతలు, ప్రమాదంజరిగేస్థలాలవివరాలు తెలుసుకునేందుకు వాట్సాప్ నంబర్ ను రవాణా శాఖ ఇవ్వాలి. ఆ నంబర్‌కు వచ్చే సమాచారం ఆధారంగా అక్కడ మరమ్మతులు చేపట్టడం, ఇతరజాగ్రత్తలుతీసుకోవడం చేయాలని సిఎంసూచించారు. ఓఆర్ఆర్, ఓఆర్ఆర్ సర్వీసు రోడ్ల వెంట భారీగా చెత్త, ఇతర నిర్మాణ వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. వ్యర్థాలను తీసుకువచ్చే వాహనాలను పట్టుకొనిజరిమానాలు విధించాలి. కేసులు పెట్టాలి. ఓ ఆర్ ఆర్ ఏజెన్సీని బాధ్యులను చేయాలన్నారు. మధ్యాహ్నభోజన ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాలి. పిల్లలకు పోషకాహారం అందాలి. అందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి. మూడు కార్పొరేషన్ల తో పాటు నగరాలు, పట్టణాల్లోనివర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, బాయ్స్, గరల్స్హాస్టళ్లవివరాలునమోదు చేసుకోవాలి. ఆయా హాస్టళ్ల ఏర్పాటుకు అనుమతులు, వాటిపై పర్యవేక్షణ ఉండాలి. వాటి యాజమాన్యాల కు జవాబుదారీతనం ఉండాలి... పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్, ఈ–సిగరెట్ల వినియోగం జరిగితే అందుకు ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు బాధ్యతవహించాలి.. ప్రతి ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాల, కళాశాలల్లోస్జబెక్ట్‌టీచర్స్, పీఈటీ ఎలా ఉంటారో అలానే సైకాలజిస్ట్ ఉండేలా చూడాలని అన్నారు. వ్యవసాయ శాఖ భూసార పరీక్షలుచేపట్టిసకాలంలోరైతులకు వాటి సమాచారంఅందజేయాలి.. ఏ భూమిలో ఏ పంట బాగా పండుతుంది అనే విషయంరైతులకుతెలియజేయాలి.. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు సాగు చేసేలా అన్నదాతలనుప్రోత్సహించాలి...పంట మార్పిడి, పంటల వైవిధ్యత ప్రయోజనాలను వివరించాలి.. యూరియా యాప్‌లో కొంత గందరగోళంఉన్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారు. దానిని సులువుగా వినియోగించేలా మార్పులు చేయాలి.. నానో యూరియా ఉపయోగాలను క్షేత్రస్థాయిలో యాప్‌దర్శన ద్వారా రైతులకు చూపించాలి...వ్యవసాయ శాఖ, పౌర సరఫరాలశాఖ పరస్పరం సమన్వయం తో ముందుకు సాగాలి. పంటలు వేసే మొదలు పంట ఉత్పత్తుల అమ్మకం వరకు సరైన కార్యాచరణ ప్రణాళిక ఉంటేనే ఇబ్బందులు ఎదురుకావు. ఈ విషయంలో ఈ రెండు శాఖలు పరస్పర సహకారంతో ముందుకుసాగాల్సి ఉందన్నారు. కలెక్టర్లుతమతమ జిల్లాల్లో పంటల వైవిధ్యతకు ఉన్న అవకాశాలపై నివేదిక సమర్పించాలన్నారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖగా వ్యవహరిస్తుంది. ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ,ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం,మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం,మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుక

శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమం ఉంటుంది. మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తారు. 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉంటాయి. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమ పర్యవేక్షణకు ప్రత్యేక మొబైల్ యాప్ రూపొందిస్తారు.

## ప్రభుత్వ ఆలోచనలు, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేయండి

మొదటి పేజీ తరువాయి...

నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి గుర్తు చేశారు. ఈ పథకాలను అర్హులైన ప్రతి పేదవాడికి చేర్చవలసిన బృహత్తర బాధ్యత కలెక్టర్లదేనని ఆయన స్పష్టం చేశారు. సంక్షేమం , అభివృద్ధిని బ్యాలెన్స్ చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రజాపాలనలో ’ప్రజలే కేంద్రంగా’ పాలన సాగాలని మంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అర్థం చేసుకుంటూనే, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయాలి. అధికార యంత్రాంగం అంతా ఒక టీమ్‌లా కలిసి పనిచేసి, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని ఆయన చెప్పారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అన్ని అంశాలపై పట్టు సాధించాలని ఆయన అధికారులకు సూచించారు.

## వేసవి డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి...

సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణలో రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ ఉంటుందన్నారు. అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. కోతలు లేకుండా.. ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యుత్ సంస్థలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. పెద్ద రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రికార్డు సృష్టించిందని వివరించారు. ఉదయం 8.00 గంటలకే నింగిలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మధ్యాహ్ననానికి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. దీంతో ఇళ్లలోనే ప్రజలు ఉండి పోతున్నారు. ఏసీలు, ఫ్రిజ్‌లు ఆన్ చేసి.. ఉంచుతున్నారు. దాంతో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోంది.

## హోర్ముజ్ జలసంధి వద్ద నిలిచిపోయిన 37 భారత నౌకలు

### జలసంధిని మూసివేసిన ఇరాన్

### పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్, సమీప ప్రాంతాల్లో నిలిచిన నౌకలు

న్యూఢిల్లీ, మార్చి 3 (ప్రభాత ఉదయం)

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారతదేశం జెండాలు ఉన్న 37 నౌకలు హోర్ముజ్ జలసంధి తదితర ప్రాంతాల్లో నిలిచిపోయాయి. అమెరికా, ఇజ్రాయెల్‌తో యుద్ధం కారణంగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో 1,109 మంది నావికులతో కూడిన సుమారు 37 భారత జెండా కలిగిన నౌకలు పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్, సమీప ప్రాంతాల్లో నిలిచిపోయాయి.ఇందులో కొన్ని నౌకలు భారత ఓడరేవులకు ముడి చమురు, ఎల్‌ఎన్‌జీతో వస్తుండగా, మరికొన్ని గల్ఫ్ దేశాల నుంచి పెట్రోలియం ఉత్పత్తులు తీసుకురావడానికి వెళుతున్నవి ఉన్నాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ ఆయా కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ అక్కడి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తోందని తెలిపారు.పశ్చిమాసియాలో కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతల కారణంగా విదేశీ జెండాలు కలిగిన నౌకల్లోని ముగ్గురు భారతీయ నావికుల మృతి చెందగా, ఒకరు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మన నావికులు, మన నౌకల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేసింది.షిప్పింగ్ కంపెనీస్ అండ్ రిక్రూట్మెంట్ అండ్ ప్లేస్‌మెంట్ సర్వీస్ లైసెన్సీస్ (ఆర్పీఎస్‌ఎల్‌ఎస్) నావికులకు కీలక సూచనలు జారీ చేసింది. యుద్ధం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, బంధువులతో క్రమం తప్పకుండా కమ్యూనికేట్ కావాలని సూచించింది. నావికుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లను కూడా యాక్టివేట్ చేసింది.

## ఖజానా ఖాళీ పేరుతో హామీలకు ఎగనామం

మొదటి పేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఇటీవల ఓ సభలో కాంగ్రెస్ పార్టీకి అవసరమైతే రూ.1,000 కోట్లు ఇవ్వడానికి సిద్ధమని చెప్పారని గుర్తుచేశారు. దీన్ని బట్టి చూస్తే.. ’రాష్ట్ర ఖజానా నిల్.. పార్టీ నాయకుల జేబులు ఫుల్’గా ఉన్నాయని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2014 నుంచి తెలంగాణ అభివృద్ధికి దాదాపు రూ.12 లక్షల కోట్లు మేర నిధులు కేటాయించిందని కేంద్రమంత్రి వివరించారు. ఇందులో పన్నుల వాటా రూ.2.5 లక్షల కోట్లు, రహదారులు రూ.1.85 లక్షల కోట్లు, రైల్వే బ్జడెట్ కేటాయింపులు రూ.36000 కోట్లకు పైగా, రైల్వే పనులకు మరో రూ. 50,000 కోట్లు, ఉపాధి హామీ రూ.40,000 కోట్లు, విద్యుత్ ప్రాజెక్టులు రూ.12,000 కోట్లు, పీఎం కిసాన్ నిధులు రూ.14,000 కోట్లు, ఉచిత రేషన్ రూ.50,000 కోట్లు, ఎరువుల సబ్సిడీ కోసం రూ.80,000 కోట్లు, విద్య.. క్రీడలకు రూ.21,000 కోట్లు, ఆరోగ్య సంరక్షణకు రూ.9,000 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కేందప్రభుత్వం గత 12 సంవత్సరాల కాలంలో రైతుల నుంచి వరి సేకరణకు రూ.2.6 లక్షల కోట్లు, పత్తి సేకరణకు రూ.60,000 కోట్ల కనీస మద్దత ధర చెల్లించినట్లు తెలిపారు. కేంద్ర ఆర్థిక సంస్థల ద్వారా రూ.10 లక్షల కోట్ల ఋణాలు అందించారని చెప్పారు. ’స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ పథకం కింద వడ్డీ రహిత ఋణాలుగా రూ.10,000 కోట్లు పైగా ఇచ్చి మూలధన ప్రాజెక్టులకు సహకరించారని కేంద్రమంత్రి వివరించారు.

## ఇజ్రాయిల్ దాడులకు ప్రతిగా ఇరాన్ ప్రతిదాడులు

మొదటి పేజీ తరువాయి...

నడిబొడ్డున ఉన్న పలు కీలక ప్రాంగణాలపై దాడులు జరిపామని, అధ్యక్ష కార్యాలయం, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ భవనంపై బాంబులు జారవిడిచామని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ తెలిపింది. ఇదే ఏరిపాయాలోని ఇరాన్ మిలటరీ అధికారులకు శిక్షణ ఇచ్చే సంస్థపైన, ఇతర మౌలిక సదుపాయాలపైన కూడా దాడి చేసినట్టు చెప్పింది. కాగా, తమ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీతో పాటు పలువురు సైనిక ఉన్నతాధికారులను కోల్పోవడంతో ఇరాన్ సైతం ప్రతీకార దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్‌తో పాటు మధ్యప్రాచ్యంలోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడులు చేస్తోంది. రియాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని ఇరాన్ డ్రోన్ ఒకటి మంగళవారంనాడు ఢీకొంది. దీంతో మంటలు చెలరేగాయి. అయితే స్వల్పనష్టమే జరిగినట్టు సౌదీ అరేబియా తెలిపింది. కువైట్‌లోని అమెరికా ఎంబసీని కూడా ఇరాన్ డ్రోన్ ఢీకొనడంతో తాత్కాలికంగా ఎంబసీని మూసివేశారు. కాగా, ఇరాన్ దాడులపై ట్రంప్ మంగళవారంనాడు మరోసారి హెచ్చరికలు చేశాయి. సుదీర్ఘమైన దాడులకు తాము సిద్ధమని, తొలుత నాలుగు, ఐదు వారలు అనుకున్నప్పటికీ అంతకంటే ఎక్కువ రోజులు కొనసాగించే సత్తా కూడా తమకుందని చెప్పారు.

తాజా దాడుల్లో ఇరాన్ కొత్త రక్షణ మంత్రి సైయద్ మాజిద్ అల్–రేజా మృతి చెందినట్టు 'ది స్పెక్టేటర్ ఇండెక్స్' వెల్లడించింది. రెండు రోజుల క్రితమే ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ సనీర్జాదే ఇజ్రాయెల్ దాడుల్లో మృతి చెందాడు. దీంతో వెంటనే కొత్త రక్షణ మంత్రిగా అల్–రేజా బాధ్యతలు చెపట్టారు. అల్ రేజా ఇంతకుముందు డిప్యూటీ రక్షణ మంత్రిగా ఉండేవారు. తాజాగా అల్‌రేజా కూడా తమ దాడుల్లో మరణించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఇరాన్ మాత్రం అధికారికంగా ఈ వార్తను ధ్రువీకరించలేదు. ఇరాన్‌లోని సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలు, అణుశుద్ధి కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్‌లోని నటాంజ్ అణు శుద్ధి కేంద్రంపై దాడి జరిగినట్టు ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. తాజాగా ఈ దాడిని ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఎంఇం) ధ్రువీకరించింది. దాడుల తర్వాత సేకరించిన హై రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించామని, నటాంజ్ న్యూక్లియర్ సైట్ వద్ద స్ట్రక్చరల్ డ్యామేజ్ జరిగిందని తెలిపింది. ఫెసిలిటీ ప్రవేశద్వారం వద్ద ఉన్న భవంతులకు నష్టం జరిగినట్టు కనిపిస్తోందని పేర్కొంది. అయితే రేడియేషన్ లీక్ అయిన సంకేతాలు ఏమీ లేవని వెల్లడించింది. ఇజ్రాయెల్ గత ఏడాది ఇరాన్‌పై 12 రోజుల పాటు దాడి జరిపింది. ఆ దాడిలో నటాంజ్ అణుశుద్ధి కేంద్రానికి భారీ నష్టం వాటిల్లింది. ఆ సమయంలో అమెరికా సైతం నటాంజ్, మరో రెండు అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. తాజాగా మరోసారి నటాంజ్ న్యూక్లియర్ సైట్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడి చేసినట్టు ఐఏఈఏలో ఇరాన్ రాయబారి ఆదివారంనాడు వెల్లడించారు. అయితే దీనిని ఐక్యరాజ్యసమితి అణు నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ రాఫెల్

గ్రాస్సీ తోసిపుచ్చారు. దాడి జరిగిందనడానికి ఎలాంటి సాక్ష్యం లేదన్నారు. వాస్తవ సమాచారం కోస ఇరాన్ న్యూక్లియర్ రెగ్యులేరటీ అథారిటీని సంప్రదిస్తున్నట్టు చెప్పారు. కాగా, ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టినప్పటి నుంచి ఇంతవరకూ 787 మంది పౌరులు మరణించినట్టు ఇరాన్ అధికారులు తెలిపారు. వీరిలో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ, ఆయన కుటుంబానికి చెందిన మరో నలుగురు, పలువురు సైనిక ఉన్నతాధికారులు ఉన్నారు. ఇజ్రాయెల్ దాడిని దురాక్రణ చర్యగా అభివర్ణించిన ఇరాన్.. వెనక్కి తగ్గేదిలేదని, ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

## ముగిసిన అరుదైన చంద్రగ్రహణం...

# తిరిగి తెరుచుకున్న శ్రీవారి ఆలయం

న్యూఢిల్లీ, మార్చి 3 (ప్రభాత ఉదయం)

ఆకాశంలో ఓ అద్భుత ఖగోళ దృశ్యం కనువిందు చేసింది. ఈ ఏడాది తొలి సంపూర్ణ చంద్రగ్రహణం ప్రపంచవ్యాప్తంగా వీక్షకులను అలరించింది. భూమి నీడ చంద్రుడిపై పడటంతో, జాబిల్లి పూర్తి ఎర్ర రంగులోకి మారి 'బ్లడ్ మూన్' (రక్త చంద్రుడు)గా దర్శనమిచ్చింది. భారత్‌లోనూ ఈ చంద్రగ్రహణం పలు ప్రాంతాల్లో స్పష్టంగా కనిపించింది.

భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:20 గంటల తర్వాత గ్రహణం ప్రారంభమైనప్పటికీ, ఆ సమయంలో చంద్రుడు దిగంతానికి దిగువన ఉండటంతో మన దేశంలో కనిపించలేదు. సాయంత్రం 6:26 గంటలకు చంద్రోదయం తర్వాతే గ్రహణాన్ని వీక్షించే అవకాశం లభించింది. ముఖ్యంగా సాయంత్రం 6:33 నుంచి 6:40 గంటల మధ్యలో గ్రహణం గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, చంద్రుడు తూర్పు దిక్కున ఎర్రని నారింజ రంగులో అద్భుతంగా కనిపించాడు. రాత్రి 6:47 గంటలకు గ్రహణం పూర్తిగా ముగిసింది.

దేశంలోని మధ్య, పశ్చిమ ప్రాంతాలైన ఇండోర్ వంటి నగరాల్లో చంద్రోదయం సమయంలోనే గ్రహణం గరిష్ఠ దశలో ఉండటంతో, ప్రజలు ఈ అద్భుత దృశ్యాన్ని వీక్షించారు. ఈ ఖగోళ వింతను చూడటానికి ఎలాంటి ప్రత్యేక పరికరాలు అవసరం లేకపోయింది.చంద్రగ్రహణం సందర్భంగా దేశవ్యాప్తంగా హిందూ సంప్రదాయాల ప్రకారం 'సూతక్ కాలం' పాటించారు. ఉదయం గ్రహణం ప్రారంభానికి ముందే సూతక్ మొదలై, సాయంత్రం 6:47 గంటలకు గ్రహణం ముగిశాక పూర్తయింది. ఈ సమయంలో చాలామంది శుభకార్యాలకు దూరంగా ఉండి, ఉపవాసాలు పాటించారు. తిరుపతి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఆలయాలను మూసివేశారు.

సూర్యుడికి, చంద్రుడికి మధ్య భూమి వచ్చినప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది. మళ్లీ ఇటువంటి సంపూర్ణ చంద్రగ్రహణం 2028 చివరి వరకు కనిపించదని శాస్త్రవేత్తలు తెలిపారు. దీంతో ఈ అరుదైన దృశ్యాన్ని చాలా మంది తమ కెమెరాల్లో బంధించి సోషల్ మీడియాలో పంచుకున్నారు.

# మార్చి 6 నుండి 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించిన 99 రోజుల " ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమములో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.



రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పూల మొక్కను అందజేస్తున్న గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




### కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 3(ప్రభాత ఉదయం)

జిల్లాలొ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు.అయిదు దశల్లో 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం ప్రణాళిక శాఖ ఈ కార్యక్రమానికి నోడల్ శాఖగా వ్యవహరిస్తుందన్నారు.ఏప్రిల్ 2న గ్రామ స్థాయిలో గ్రామ సభల నిర్వహణ, ఏప్రిల్ 16న మండల స్థాయిలో కార్యక్రమం, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమం, మే 22న జిల్లా స్థాయిలో కార్యక్రమం, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.శాఖల వారీగా 10 వివిధ థీమ్ లతో 99 రోజుల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ పైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం ,అరైవ్, అలైవ్,సంక్షేమం , పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట , రైతు సంక్షేమం.. వ్యవసాయం ,విద్య , యువత.. క్రీడలు, మహిళలు,పర్యావరణం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మార్చి 6న అన్ని ఉమ్మడి జిల్లాల్లో మంత్రుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించి, 99 రోజుల్లో శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించానున్నట్లు తెలియజేశారు.

# దేవుని యందు భక్తిని కలిగి జీవించాలి

## బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి



రాజేంద్రనగర్ మన్నా చర్చ్ లో జరిగిన ఫెలోషిప్ మీటింగ్ లో పాల్గొన్న మన్నా మినిస్ట్రీస్ కో ఫౌండర్ బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి



మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి, రాక్ చర్చ్ పాస్టరమ్మలు

**బుద్వేల్, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

బైబిల్ గంథ్రంలో దెబోరా వలే న్యాయమూర్తిగా, ప్రవక్తి గా నేటి దైవ సేవకురాళ్లు ఉండాలంటే యేహోవా యందు భకభక్తులు కలిగి ఉండాలని మన్నా మినిస్ట్రీస్ సహ వ్యవస్థాపకురాలు బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి అన్నారు. రాజేంద్రనగర్ లోని మన్నా ఫుల్ గాస్పెల్ చర్చిలో మంగళవారం మన్నా, రాక్ చర్చీల జంటనగరాల పాస్టర్ల కుటుంబ సభ్యులతో సఫిల్ గూడ రాక్ చర్చి పాస్టరమ్మ శీలా సురేశ్ అధ్యక్షతన ఫెలోషిప్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బైబిల్ సందేశాలను అందజేసిన మన్నా, రాక్ చర్చి మినిస్ట్రీస్ కో ఫౌండర్ బిషప్ రేచల్ జ్యోతి కొమానపల్లి మాట్లాడుతూ, నేటి సేవకురాళ్లు న్యాయాధిపతులుగా ఉండాలంటే ఆత్మీయ జ్ఞానం, తెలివితేటలు ఉండాలన్నారు. దేవుని ఆత్మ కలిగి జీవిం చాలన్నారు. దేవుని ప్రేమ ను ఇతరులకు, ముఖ్యంగా సంఘ సభ్యులకు పంచేవారిగా ఉండాలన్నారు. దేవుని పై ఆధారపడటం, అనుదినం దేవుని వాక్యం చదువడం, ప్రార్థించడం చేయాలన్నారు. సంఘ కాపరి అయిన సేవకునితో కలసి పోరాడాలన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని తెలియని భయం కరమైన పరిస్థితిలో ఉన్నామని, జాగ్రత్త కలిగి నడుచుకోవాలన్నారు. ఆత్మీయ పోరాటం పోరాడటానికి స్త్రీలైన వారికి దేవుడు జ్ఞానం ఇచ్చారని, దానికి కాపాడుకుంటు ముందుకు సాగాలన్నారు. తమ తమ భర లకు లోబడి జీవించాలన్నారు. వాక్యానికి విదేయులుగా ఉండాలన్నారు. పవిత్ర ప్రవర్తన అంటే వాక్యానుసారమైన పవిత్రత కలిగి ఉండటం మంచిదన్నారు. సాధువుగా, మృదువైన జీవితాన్ని కలిగి నడుచుకోవాలన్నారు. నటన జీవితాన్ని మానేయాలని సూచించారు. శరీరాశ, నేత్రాశ, జీవపు డంబానికి దూరంగా జీవించాలన్నారు. విశ్వాసంతో ఓపిగా పరిగెత్తెవారిగా ప్రతి పాస్టరమ్మ ఉండాలని మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా తెలియజేస్తున్నానన్నారు. విసుకక, ఎడతెగక ప్రార్థన చేయాలన్నారు. సమావేశంలో మన్నా మినిస్ట్రీస్ రీజినల్ వైస్ ప్రెసిడెంట్ లు రెవరెండ్ పీఎస్ డేవిడ్, రెవరెండ్ సీహెచ్ భాస్కర్ రావు, రంగారెడ్డి జిల్లా పాస్టరు రెవరెండ్ సంజీవ, రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చి. పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీహెచ్ ప్రభావతి తో పాటు మన్నా, రాక్ చర్చీల పాస్టర్లు, పాస్టరమ్మలు పాల్గొన్నారు.

# అక్రమంగా ఏర్పాటు చేసిన వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్


## నార్సింగిలో కల్వకుంట్ల కవిత అరెస్ట్.. తీవ్ర ఉద్రిక్తత

**రాజేంద్రనగర్,మార్చి03(ప్రభాత ఉదయం)**



నగర శివారు రాజేంద్రనగర్ నార్సింగిలో అక్రమంగా నిర్మిస్తోన్న వెంచర్ పై చర్యలు తీసుకోవాలని నిరసనకు దిగిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం నార్సింగిలో మూసీ నదిని ఆక్రమించి అక్రమంగా నిర్మిస్తున్న భవనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులతో కలిసి కవిత ధర్నా చేపట్టారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల పాటు ఆగిన ఈ ప్రాజెక్టు ఎలా పట్టాలెక్కింది..ఎవరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని మండిపడ్డారు.మూసీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం,హైడ్రా చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం సాగుతుందని హైదరాబాద్ లో కవిత నిరసనలకు దిగారు.హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చే వరకు నిరసన విరమించేది లేదని మధ్యాహ్నం నుంచి కవిత అక్కడే బైఠాయించారు.చీకటి కావడంతో వెంచర్ నిర్వాహకులు కావాలనే లైట్లు ఆఫ్ చేశారని గేట్లు తోసుకుని లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులకు జాగృతి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది.నిరసన చేస్తున్న జాగృతి అధ్యక్షురాలు కవితను పోలీసులు అరెస్ట్ చేసి నార్సింగి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ అక్రమ నిర్మాణాలపై జాగృతి న్యాయపోరాటం చేస్తుందని కవిత స్పష్టం చేశారు. కవితను పోలీసులు లాక్కెళ్లే క్రమంలో ఆమె చేతికి గాయమైనట్లు కార్యకర్తలు చెబుతున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత..పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు బలప్రయోగంతో అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు.మూసీ నది మధ్యలో పెద్దవాళ్లు కడుతున్న బిల్డింగులను వదిలిపెట్టి పేదవాళ్ల బిల్డింగులు కూలగొడుతున్నారంటూ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.మూసి ప్రక్షాళన పేరుతో అనేక భవనాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళన చేస్తుందని ఆరోపించారు.మూసి సుందరీకరణలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం గాంధీ బొమ్మ పెడతామని చెప్పి మధ్యతరగతి ప్రజల ఇళ్ల మీదికి వెళ్లే ప్రయత్నం చేస్తుంది.మూసీ నదిలో అక్రమంగా నిర్మిస్తున్న ఈ రియల్ ఎస్టేట్ వెంచర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనబడట్లేదా..పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒక్క న్యాయమా.?ప్రభుత్వం అపార్ట్మెంట్ వాసులకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం..హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు పెదవాళ్లంటే అలుసుగా ఉంది.ఈ నిర్మాణం అక్రమం కాదు అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చి చెప్పాలి..ఒకవేళ ఇది సక్రమమైన నిర్మాణం అంటే బాధిత కుటుంబాలకు ఇందులో ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.అని అన్నారు.పెద్దల పక్షాన్నే ప్రభుత్వాలు ఉన్నాయని చెప్పడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.మూసీ రివర్ బెడ్‌లో ఉన్న నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.వెలుగుమట్లలో పేదలు వేసుకున్న గుడిసెలను బలవంతంగా కూల్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హైదరాబాద్ శివారుల్లో పేదల ఇండ్లను కూల్చేసినందుకు ప్రభుత్వం తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.హైడ్రా బుల్డోజర్లు ఇక్కడికి వస్తేనే..రంగనాథ్ స్పందించి చర్యలు తీసుకుంటేనే..ఈ ప్రభుత్వం పేదల పక్షాన ఉన్నదని తాము భావిస్తామని అన్నారు.ఇతర నిర్మాణాలకు మూసీ ఒడ్డు నుంచి 30మీటర్ల దూరం ఉండాలనే నిబంధనలు విధిస్తున్న ప్రభుత్వం కొందరు పెద్దల భవనాలు 5 మీటర్ల దూరంలోనే ఉన్న అనుమతులు ఇస్తున్నారంటే ఎంతటి అక్రమాలు జరుగుతున్నాయో తేలిపోతున్నదన్నారు.అక్రమ నిర్మాణాలపై జాగృతి న్యాయపోరాటం చేస్తుందని కవిత ప్రకటించారు.


# ఘనంగా శ్రేష్ట మేరీ (బ్లెస్సి) జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న శ్రేష్ట బ్లెస్సి




పెద్ద నాన్న అప్పారెడ్డి గూడెం భీమయ్య కుటుంబం తో..



బాబాయ్ రవి కుటుంబంతో...



అత్త విజయ లక్ష్మీ కుటుంబం తో...



బైబిల్ సందేశాలను అందచేస్తున్న పాస్టర్ రెవరెండ్ ఎస్ యేసు మణి

**బుద్వేల్, మార్చి 3 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ వాస్తవ్యులు, అప్పారెడ్డి గూడెం మహేందర్, కళాశ్రీ కుమార్తె శ్రేష్ట మేరీ (బ్లెస్సి) జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బుద్వేల్ కోనేటి ప్రార్థన మందిరం పాస్టరమ్మ రెవరెండ్ ఎస్ యేసు మణి ఆధ్వర్యంలో ప్రార్థన కూడిక నిర్వహించారు. దేవుని యందు భయభక్తులు కలిగి ఉన్నవారికి ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కోనేటి ప్రార్థన మందిరం సంఘ పెద్దలు, విశ్వాసుల తో పాటు శ్రేష్ట మేరీ కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# నేడు మైలార్‌దేవుపల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**రాజేంద్రనగర్, మార్చి 3(ప్రభాత ఉదయం)**

మైలార్ దేవ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం బుధవారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.నిర్మాణ విభాగం ద్వారా కొత్త 11 కెవి విద్యుత్ ఫీడర్ కోసం స్తంభాలను ఏర్పాటు చేయడానికి కింది ఫీడర్లో స్వల్పకాలిక విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మైలార్ దేవుపల్లి విద్యుత్ ఫీడర్లోమధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకుమైలార్ దేవ్ పల్లి గ్రామం, ప్రగతి కాలనీ, మొఘల్ కాలనీ, బ్రూదవన్ కాలనీ, టాటా నగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.






# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

## పుప్పాల్ గూడ లో అక్రమ నిర్మాణం పై నోటీస్ ఇచ్చి వదిలేసిన జిహెచ్ఎంసి అధికారులు

## నిర్మాణం కొనసాగిస్తున్న యజమాని... పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు

**మణికొండ, మార్చి 3(ప్రభాత ఉదయం)**



GHMC MANIKONDA Inward 851 Date 25/02/26 GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

Dt:25.02.2026.

To
The Deputy Commissioner,
Narsingi Circle
Serilingampally Zone,
Cyberabad Municipal Corporation.

Subject: Request to Withhold Building Permission for the Premises of H.No.1-195, Beside Hanuman Temple, Puppalguda, Formerly Manikonda Muncipality Now CMC in the Name of K. Vinod Kumar - Reg


Ref: 1. My previous application Dt: 11.02.2026.
2. Show Cause Notice .No1/UC/TPS/NRSG/SLPZ/CMC/2026/11 Dt:16.02.2026.

Respected Sir/Madam,

I am writing to respectfully bring to your kind attention a matter concerning the building construction at the premises of H.No.1-195, Beside Hanuman Temple, Puppalguda, Formerly Manikonda Muncipality Now CMC, which is currently in the name of Sri K. Vinod Kumar. I request that no building permission be issued for this property due to the following reasons:

1. The entire premises do not belong to Sri K. Vinod Kumar. Only a part of the land, measuring 120 Sq. yards, has been registered under a gift deed in his name. However, the legality of the said gift deed is under dispute, and a lawsuit will be filed shortly to challenge its validity.
2. The property has been constructed in violation of zoning laws and building regulations. It currently has a Ground Plus Two (G+2) structure, which is an illegal construction. Additionally, a third floor has been added without any authorization. Despite informing your high officials regarding this issue, the illegal construction continues, and a notice was issued by your office, vide Show Cause Notice .No1/UC/TPS/NRSG/SLPZ/CMC/2026/11 Dt:16.02.2026. to which no corrective action has been taken thus far.
3. It has come to my knowledge that Sri K. Vinod Kumar has approached your office and assured that he shall resume the construction only after obtaining the necessary approvals. However, I must emphasize that the land in question is part of my ancestral property, which belonged to my late grandfather, Sri K. Laxmaiah. As per the Hindu Succession Act of 1956, I hold the legitimate share pertaining to my father, the late Sri K. Prem Kumar (son of late Sri K. Laxmaiah), and I have the legal right to claim possession of my share of this property.

Cont on 2nd page



4. In case of any such MSB permissions pertaining to multiple owners has to be be issued based on the consent of all the owners duly verifying all the land documents and their legal heirs incase of the demise of one of the owner.

Therefore, I kindly request that you do not issue any further building permission for the said premises and to re-verify the land documents thoroughly before granting any such permission. Additionally, I request that the necessary legal actions be taken, including issuing a second notice to Sri K. Vinod Kumar, and if required, proceeding with the seizure or demolition of the illegally constructed floors.

Thanking you.

Yours faithfully,

K.Sai Kiran.
9014707104

- Copy submitted to the Hon'ble Chief Minister.
- Copy submitted to the Secretary, MA&UD Department, Telangana Secretariat.
- Copy submitted to the Vigilance Commissioner, State Vigilance Commission. 6th floor, BRKR Bhavan.

జిహెచ్ఎంసి నార్సింగి సర్కిల్ పరిధిలోని పుప్పాల్ గూడ లో అక్రమ నిర్మాణం జరుగుతున్న పట్టించుకోవటం లేదని జిహెచ్ఎంసి అధికారులపై ఫిర్యాదారుడు ఆరోపిస్తున్నాడు. పుప్పాల గూడ ఇంటి నెంబర్ 1- 95 లో కె వినోద్ కుమార్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా పైన అంతస్తుపై స్లాబ్ వేస్తున్నాడని సాయి కుమార్ అనే వ్యక్తి జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై సాయి కిరణ్ అనే వ్యక్తి జిహెచ్ఎంసి అధికారులకు అక్రమ నిర్మాణంపై ఫిర్యాదు చేశారు. అయితే ఫిర్యాదారుడికి నోటీసు ఇచ్చి తగిన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణం పై తగిన చర్యలు తీసుకోవాలని సాయికిరణ్ జిహెచ్ఎంసి అధికారుల ను కోరుతున్నారు.

# ఆరాంఘర్ వద్ద ఎండిఎం స్వాధీనం

## పక్కా సమాచారంతో

## మాటు వేసి పట్టకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

## ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

## 150 గ్రామాల ఎండిఎం స్వాధీనం?

**బుద్వేల్, మార్చి 3(ప్రభాత ఉదయం) :**

డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 150 గ్రామాలు ఎండిఎం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వివరాలో కి వెళితే .. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యవసాయ కళాశాల ప్రధాన ద్వారం ముందున్న జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుగుండా గుర్తు తెలియని వ్యక్తులు నిషేధిత మత్తు పదార్థాలను తరలిస్తున్న ట్లైలు హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులుకకు విశ్వసనీయ వర్గాల ద్వారా పక్కా సమాచారం అందింది. దాంతో సర్వీసు రోడ్డులోని మెట్రో క్లాసిక్ గార్డెన్-విజయ్ ఆయిల్ కంపనీ వద్ద పోలీసులు మాటు వేశారు. సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో అటుగా వస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 150 గ్రామాలు ఎండిఎంను పోలీసులు గుర్తించారు. దాంతో ఎండిఎం రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అధుపులోకి తీసుకున్న పోలీసులు ఆ ముఠా వివరాలు సేకరించేందుకు తమదైన శైలిలో దర్యాప్తు చేస్తున్నారు. ఇంకా పోలీసులు పూర్తి వివరాలు వెల్లడించలేదు.

# భర్తను చంపిన కేసులో భార్యకు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.3వేల జరిమాన

**బుద్వేల్, మార్చి 3 (ప్రభాత ఉదయం) :**

తొమ్మిది సంవత్సరాల క్రితం భర్తను హత్య చేసిన కేసులో ఓ మహిళ కు రంగారెడ్డి జిల్లా కోర్టు మంగళవారం పది సంవత్సరాల జైలు శిక్ష, రూ. 3వేల జరిమాన విదిస్తు తీర్పు ఇచ్చింది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... కాటేదాన్ పద్మశాలిపురం లో నివాసం ఉండే పి.రవి (26) ను ఆమె భార్య కొత్త లక్ష్మీ 2017 ఏప్రిల్ 7వ తేదీన కిరోసిన్ పోసి నిప్పటించింది. ఈ కేసులో మైలార్దేవుపల్లి పోలీసులు లక్ష్మీపై కేసు నమోదు చేశారు. విచారణలో లక్ష్మీ తన భర్త వి రవి మరణానికి కారణమని తేలడం తో రంగారెడ్డి జిల్లా కోర్టు ఆమెకు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 3వేల జరిమాన విదించినట్లు మైలార్దేవుపల్లి ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.

# ఐసిఏఆర్, క్రీడాను సంయుక్తంగా పోష్‌పై అవగాహన కార్యక్రమం






**హైదరాబాద్, మార్చి 3(ప్రభాత ఉదయం)**

భారత వ్యవసాయ పరిశోధన మండలి, క్రీడాలో నిర్వహించిన పోష్ అవగాహన కార్యక్రమానికి హైదరాబాద్ మహిళా భద్రతా విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ పి. లావణ్య నాయక్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంగళవారం పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణ పోష్ పై అవగాహన కార్యక్రమం హైదరాబాద్ లోని ఐ సి ఏ ఆర్ –సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ లో జరిగింది . పని ప్రదేశంలో భద్రత, లింగ సున్నితత్వం మరియు మహిళల హక్కులపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్లోని మహిళా భద్రతా విభాగం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ పి. లావణ్య నాయక్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, సమావేశాన్ని ఉద్దేశించి అంతర్దృష్టితో కూడిన మరియు ప్రభావవంతమైన ప్రసంగం చేశారు. తన ముఖ్య ప్రసంగంలో, ఉద్యోగులకు నిరంతర అవగాహన, నివారణ చర్యలు , బలమైన మద్దతు వ్యవస్థ ద్వారా సురక్షితమైన, గౌరవప్రదమైన , సమ్మిళితమైన కార్యాలయాలను సృష్టించడం యొక్క కీలకమైన ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. తన విస్తృతమైన వృత్తిపరమైన అనుభవం నుండి, వివిధ రకాల కార్యాలయ వేధింపులు, బాధితులపై మానసిక ప్రభావం రక్షణ , పరిష్కారానికి అందుబాటులో ఉన్న చట్టపరమైన విధానాలను పాల్గొనేవారు బాగా అర్థం చేసుకోవడానికి ఆచరణాత్మక ఉదాహరణలు , నిజ జీవిత కేసు అధ్యయనాలను ఆమె పంచుకున్నారు. సంఘటనలను నివేదించేటప్పుడు సంకోచం లేదా భయాన్ని అధిగమించమని ఆమె ఉద్యోగులను ప్రోత్సహించింది . హక్కులు మరియు సంస్థాగత విధానాలపై అవగాహన నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పింది. పరస్పర గౌరవం, లింగ సున్నితత్వం వేధింపుల పట్ల సున్నా సహనం అనే సంస్కృతిని పెంపొందించడంలో వ్యక్తులు , సంస్థలు రెండింటి సమిష్టి బాధ్యతను కూడా ఆమె నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, డాక్టర్ లావణ్య సంస్థ అభివృద్ధి చేసిన పోష్ అవగాహన పోస్టర్లను అధికారికంగా విడుదల చేశారు, ఇది సెన్సిటైజేషన్ చొరవలను బలోపేతం చేయడం మరియు సిబ్బందిలో లైంగిక వేధింపుల నివారణ మార్గదర్శకాలపై విస్తృత అవగాహనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ( హెచ్ సి ఎస్ సి) లీడ్ కన్సల్టెంట్ సుప్రియా కాకర్ల, పోష్ చట్టంలోని కీలక నిబంధనలను వివరిస్తూ అంతర్దృష్టితో కూడిన ఉపన్యాసం ఇచ్చారు . సురక్షితమైన, సమగ్రమైన పని వాతావరణాన్ని పెంపొందించడం ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కార్యాలయ వేధింపులను నివారించడంలో ఉద్యోగులు మరియు సంస్థల పాత్రలు మరియు బాధ్యతలను ఆమె హైలైట్ చేశారు. అన్ని ఉద్యోగులకు సురక్షితమైన మరియు సమ్మిళితమైన కార్యాలయాన్ని నిర్వహించడానికి సంస్థ యొక్క నిబద్ధతపై ఐ సి ఏ ఆర్–క్రీడా డైరెక్టర్ డాక్టర్ వి.కె. సింగ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పోష్ చట్టం నియమాలను తెలుసుకోవాలని ,మెరుగైన మరింత ప్రభావవంతమైన పని వాతావరణాన్ని కల్పించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పోష్ కి సంబంధించిన ప్రశ్నలకు బహిరంగ చర్చ,స్పష్టీకరణను ప్రోత్సహించే ఇంటరాక్టివ్ సెషన్ తో ముగిసింది.



## సఫాయి కార్మికులకు సాయం చేసిన ఆనంద్ కృష్ణారెడ్డి

**పటాన్ చెరు, మార్చి 3 (ప్రభాత ఉదయం):**

సఫాయి కార్మికులు తమకు నాలుగు నెలలుగా వేతనాలు రావడం లేదని బిజెపి నాయకుడు కె.జె.ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డిని కలిసి తమ బాధను విన్నవించుకున్నారు. దీనిపై స్పందిస్తూ ఆయన అధికారులతో మాట్లాడగా, బొల్లారం మున్సిపాలిటీ నుండి జిహెచ్ఎంసి లోకి మారడం వల్ల జీతాల చెల్లింపులో కొంత ఆలస్యం జరుగుతోందని, మరో పది రోజుల్లో వేతనాలు అందుతాయని అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని కార్మికులకు నచ్చజెప్పిన ఆనంద్ కృష్ణారెడ్డి పది రోజులు ఓపిక పట్టాలని, జీతం డబ్బులు వస్తాయని హోలీ పండుగ ఉన్నందున ఖర్చుల కోసం ప్రస్తుతం ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల చొప్పున తన వంతుగా సాయం చేస్తానన్నారు. పండుగను సంతోషంగా జరుపుకుని నాలుగు నెలల వేతనం అందగానే ఈ డబ్బులను తనకు తిరిగి ఇచ్చేయాలని ఆయన చెప్పారు ఒకవేళ పది రోజుల్లో డబ్బులు రాకపోతే, మీ తరఫున పోరాడి వేతనాలు ఇప్పించే బాధ్యత నాదేనని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కార్మికులు స్పందిస్తూ తమకు సహాయం చేసినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## గద్వాల మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉప్పల గోపాల్ రెడ్డి సేవలు ఎనలేనివి

### మాజీ ఎమ్మెల్యే ఉప్పల గోపాల రెడ్డికి ఘన నివాళులు

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 3(ప్రభాత ఉదయం)**



గద్వాల మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉప్పల గోపాల్ రెడ్డి సేవలు ఎనలేనివని నాయకులు కొనియాడారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఉప్పల గోపాల్ రెడ్డి 33వ వర్ధంతి సందర్భంగా గద్వాలలో రాయల్ లాడ్జ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన మనవడు సిద్దార్థ రెడ్డి, రఘునాథ్ రెడ్డి,రవి రెడ్డి,రిషి రెడ్డి లు నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించారు. హమాలి నాయకులు,వర్కర్స్ కు వారి కుటుంబ సభ్యుల మధ్య పండ్లు పలహారాలు పంచడం అయినది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... స్వర్గీయ గోపాల్ రెడ్డి 1967, 1985 లో రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనారనీ ప్రస్తుతం ఉన్న బస్టాండ్ ఆర్టీసీ ఆయన హయాంలోనే నిర్మాణంజరిగిందన్నారు. నీతిగా నిజాయితీగా పాలన సాగించిన ఉప్పల గోపాల్ రెడ్డి కి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అధ్యక్షులు మోహన్ రావు,వైండింగ్ రాములు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, నూర్ అహ్మద్, అచ్చన్న గౌడ్ , జితేందర్ రెడ్డి. . భీమ్ సేన్ రావు ,విజయ్, మేనేజర్ రమేష్ గౌడ్ , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తాం





### కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పి అరుణ శ్రీనివాస్

### ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం: వైస్ చైర్మన్ పి పల్లవి కృష్ణారెడ్డి

### కొత్తకోట పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి: కాంగ్రెస్ పార్టీ నాయకులు సూచన

**కొత్తకోట, మార్చి 3(ప్రభాత ఉదయం)**

మున్సిపాలిటీ ప్రజల, అధికారుల, నాయకుల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని కొత్తకోట మున్సిపాలిటీ చైర్మన్ పి అరుణ శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ నూతనంగా ఎన్నుకోబడిన చైర్ పర్సన్ పి.అరుణ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పి.పల్లవి కృష్ణారెడ్డి , కౌన్సిలర్లుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మనం చేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పి అరుణ, వైస్ చైర్మన్ పి పల్లవి లు మాట్లాడుతూ... ఎమ్మెల్యే జిఎంఆర్ నేతృత్వంలో మున్సిపాలిటీని ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం, సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తకోట పట్టణ ప్రజలకు నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జిఎంఆర్ సూచనలతో నడుచుకుంటూ పట్టణ వార్డుల అభివృద్ధికి పాటుపడుతూ ముందు ఉండాలని కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి లు చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ జె.యం.మిషేక్, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్స్ పి. మోహన్ రెడ్డి,యాదయ్య సాగర్ ముంత సాయిల్ యాదవ్,రెడ్డి జగన్ రెడ్డి, జె కె ప్రసాద్, ఎండి ముజీబ్,సంద వెంకటేష్ ముదిరాజ్,ఈశ్వర్ సాగర్, వేముల హనుమంత రెడ్డి,వల్గమన్ శ్యామ్, కరాటే శ్రీనివాస్, ఎండి తయాబ్,జనార్దన్ గౌడ్, గద్వాల భాస్కర్ నాయి,మొద్దు శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఖలీల్, రాములు యాదవ్,సంద నారాయణ,మంగలి రవి తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం.. ప్రముఖ ఆలయాలు మూసివేత

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి3(ప్రభాత ఉదయం)**



సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా గద్వాల జిల్లాలోని ప్రముఖ ఆలయాలు మూసివేశారు. జిల్లాలోని పాగుంట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర వారి ఆలయం, పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం, గద్వాలలోని జమ్మి చేడు శ్రీజమ్ములమ్మ ఆలయం, మల్దకల్ తిమ్మప్ప ఆలయం , అలంపూర్ శ్రీజోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయం, బీచుపల్లిలోని శ్రీఆంజనేయ స్వామి ప్రధానాలయాలతో పాటు అనుబంధ ఆలయాలను ప్రధానార్చకులు, ఆలయ అధికారులు మూసివేశారు. మంగళవారం ఉదయం 3 గంటలకు ఆలయాన్ని తెరిచి స్వామి వారి సుప్రభాత సేవ, తిరువాధన, భాలభోగం, ఉదయం ఆరగింపు చేపట్టారు. నిజాభిషేకం చేపట్టి స్వామి, అమ్మవార్ల ఉభయ దర్శనాలకు అనుమతినిచ్చారు. ఉదయం 7 గంటలకు స్వామి వారి ప్రధానాలయాలకు ద్వారా బంధనం గావించి, మూసి వేశారు. బుధవారం ఉదయం 3 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ, శుద్ధి పూజలు నిర్వహించి స్వామి వారి నిత్య కైంకర్యాలు, ఉభయ దర్శనాలను కొనసాగిస్తామని ఆలయ ప్రధానార్చకులు, ఈఓ తెలిపారు.

## ఇస్నాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్‌పై వేటు

### విప్ ధిక్కరించినందుకు అనర్హత వేటు వేసిన కలెక్టర్!

### కాంగ్రెస్ నేతల హర్షం

**పటాన్ చెరు, మార్చి 3 (ప్రభాత ఉదయం):**



పార్టీ విప్ ధిక్కరించిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ఎన్నికను రద్దు చేయాలని పార్టీ ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఎన్నికైన మాధవి రెడ్డి ఎన్నికను రద్దు చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ టికెట్ పై గెలిచి బిఆర్ఎస్ లో చేరిన 8వ వార్డు కౌన్సిలర్ మాధవి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వం రద్దు చేయడంతో ఆమె మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని కోల్పోయారు. కాగా ఎప్పటికైనా ధర్మానిదే విజయం అంటూ కాంగ్రెస్ కార్యకర్తల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## మన సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు తెలియజేయాలి

### మైలర్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్

### హోలీ సంబరాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**రాజేంద్రనగర్,మార్చి03(ప్రభాత ఉదయం)**

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్ప వని ఆ సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయవలసిన అవసరం ఉందని మైలార్ దేవుపల్లి డివిజన్ భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. కాటేదాన్ డివిజన్ లో హోలీ వేడుకలు అత్యంత ఉత్సాహంగా,సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా స్థానిక ప్రజలందరూ ఏకమై కాముడి దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్ని దేవుడికి పూజలు నిర్వహించి,రంగులు పూసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హోలీ పండుగ ప్రజల మధ్య సోదరభావాన్ని,ఐక్యతను పెంపొందిస్తుందని కొనియాడారు. ప్రతి ఒక్కరూ విభేదాలను వీడి రంగుల పండుగను ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. డివిజన్ అభివృద్ధిలో మరియు ప్రజల కష్టసుఖాల్లో తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శర్మ జీ,ఠాకూర్,అంబదాస్,కిరణ దుకాణం అంబదాస్,సునీత,మౌను,స్థానిక నాయకులు, యువకులు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ వానకొండయ్య లక్ష్మీ నరసింహ్వాస్వామి తలంబ్రాల సమర్పణలో

# దళిత, గిరిజన సర్పంచ్లకు అవమానం

**ఎస్సీ సర్పంచ్ తెచ్చిన తలంబ్రాలను ప్రక్కన బెట్టిన పూజారి సంపత్ ఆచార్యులు**

**వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆచారాన్ని తుంగలో తొక్కిన పూజారి**

**కులహంకారి పూజారి సంపత్ ఆచార్యులను వెంటనే సస్పెండ్ చేయాలి**

**కడవెండి బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ నాయకుల డిమాండ్**



మాట్లాడుతున్న ఎస్సి, ఎస్టీ సర్పంచ్ లు

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 03 (ప్రభాత ఉదయం)**

జిల్లాలోని దేవరుప్పుల మండలం కడవెండి గ్రామ రెవిన్యూ పొట్టిగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ వానకొండయ్య లక్ష్మి నర్సింహా స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం కాముని దహనం తర్వాత అర్ధరాత్రి స్వామి వారికి కడవెండి నుండి డప్పు చప్పుళ్ల తో, కోలాటం, భజన పాటలతో, స్థానిక పద్మశాలీలు ఎడ్ల బండి పైన మగ్గం పెట్టి స్వయంగా పట్టు వస్త్రం నేసుకుంటూ హోలీ పండుగ రోజున స్వామి వారికి అంగరంగ వైభవంగా తలంబ్రాల సమర్పణ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరుగుతుంది.కాని ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీ వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆనవాయితీని తుంగలో తొక్కడమే కాక దళిత, గిరిజన సర్పంచులను అవమాన పరిచింది. కడవెండి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి భాషిపాక రాములు ఎస్సి మాదిగ, పొట్టి గుట్ట తండా నుండి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జాటోత్ అనిత చందులాల్ ఎస్టీ లంబాడాలు ఎన్నికైనారు. వారిని గుట్ట ప్రధాన పూజారి సంపత్ ఆచార్యులు అవమానపర్చుడం మీ దిక్కున్న చోట చెప్పుకోండి అని దళిత, గిరిజన ప్రతినిధులను అవమానా నికి గురి చేశారు. దేవస్థానం ఉత్సవాలకు ప్రతి సారి ఒక కమిటీ వేసుకొని సంబరాలు జరుపుకునే వారు, ఈసారి మూడు కమిటీలు, అధికార పార్టీ లో రెండు కమిటీలు దీంట్లో ఒకటి రెబల్ గా ఉండగా మరొకటి స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎండోమెంట్ విభాగానికి ప్రతిపాధన చేసింది అయినప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ చలామణి చేయాలని ప్రవర్తిస్తుందన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం ఒక కమిటీ వేసుకొని నేనంటే నేను అని వందల సంవత్సరాల నుండి వస్తున్న ఆచారాన్ని తుంగలో తొక్కి గుట్ట వద్దకు డైరెక్టుగా తెచ్చిన తళంబ్రాలను దేవస్థాన చరిత్రలో ఎన్నడూ.. గుట్ట క్రింద ఆర్చి దగ్గర పూజలు చేయడం సాంప్రదాయానికి విరుద్ధమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై పూజారి ను ప్రశ్నించగా నా ఇష్టం అంటూ అవమానించి తలంబ్రాలను సమర్పించారన్నారు. ఈ సంఘటనను నిరసిస్తూ కడవెండి గ్రామ సర్పంచ్ భాషిపాక రాములు, పొట్టిగుట్టతండా సర్పంచ్ జాటోత్ అనిత చందు లాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జేరిపోతుల సాయిలు, మాజీ సర్పంచ్ పడమటింటి కొమురయ్య, భాషిపాక అంజయ్యలు మాట్లాడుతూ శ్రీ వానకొండయ్య లక్ష్మీ నరసింహస్వామి తలంబ్రాల సమర్పణలో దళిత, గిరిజన సర్పంచ్లకు అవమానం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడవెండి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎస్సి సర్పంచ్ తెచ్చిన తలంబ్రాల ప్రక్కన బెట్టి, అధికార పార్టీ అడుగులకు మడుగులొత్తిన దేవస్థానం ప్రధాన పూజారి సంపత్ ఆచార్యులు అధికార కాంగ్రెస్ పార్టీ బీసీలు తెచ్చిన తలంబ్రాలతో స్వామి వారికి పూజలు చేయడం, వందల సంవత్సరాల నుంచి వస్తున్న ఆచారాన్ని తుంగలో తొక్కిన పూజారి కుల అహంకారి పూజారి సంపత్ ఆచార్యులను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, కడవెండి బిఆర్ఎస్ పార్టీ ఎస్సి, ఎస్టీ నాయకుల డిమాండ్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వర్ధన్నపేట ఏసిపి ఆధ్వర్యంలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాల పోలీసుల పహారలో స్వామివారికి తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.

# నిజాంపేట్ వెంకటసాయి హోమ్స్లో హోలీ సంబరాలు

**కూకట్ పల్లి, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని వెంకట సాయి హోమ్స్ లో మంగళవారం హోలీ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయాన్నే కాలనీలో పిల్లలు, పెద్దలు, మహిళలు అందరూ కలిసి సంతోషంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. దీంతో వెంకట సాయి హోమ్స్ కాలనీలో ఆహ్లాదకరమైన పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం పలువురు కాలనీ పెద్దలు మాట్లాడుతూ తమ కాలనీలో ప్రతి సంవత్సరం హోలీ వేడుకలను ఎంత సంతోషంగా జరుపుకుంటామని, ఈ హోలీ పండుగ అన్ని వర్గాల ప్రజల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. హోలీ వేడుకల్లో కాలనీవాసులు చైతన్య, రమ్య, శిరీష, సమత, అనూష, గౌతమి, రాగ దీప, మల్లిక, అర్చన, స్వాతి, నందిత, వంశీకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మురళి, రాజు, చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# గద్వాలలో ఘనంగా హోలీ సంబరాలు






**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 3 ( ప్రభాత ఉదయం)**

హోలీ.. హోలీల రంగ హోలీ.. చమ్మకేలిలా హోలీ అంటూ ఊరువాడ ప్రజలు హోలీ సంబురాలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత, చిన్నారులు, పెద్దలు ఇంటి ఆవరణలతో పాటు ప్రధాన కూడళ్లలో రంగులు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంబురాలు అంబరాన్నంటేలా వేడుకలు చేసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో కామదాహన కార్యక్రమం ఎంతో



ఉల్లాసంగా ఉత్సహంగా కొనసాగింది. చిన్నారులు, మహిళలు కామదాహనం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కొన్ని వస్తువులను తీసుకుని కామదాహనం చేసే ప్రధాన కూడళ్ల వద్దకు చేరుకుని కొద్దిసేపు ఆటపాటలతో కేరింతలు కొట్టారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో కామదాహనం కార్యక్రమం నిర్వహించారు. కాగా యువతి, యువకులు, చిన్నారులు హోలీ పండుగలో అతి ఉత్సహం ప్రదర్శించి రంగులతో పాటు కోడిగుడ్ల బాగా గిరాకి జరుపుకునే విధంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్ని అంటాయి. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో కూడా హోలీ పండుగను కోడిగుడ్లను సైతం తలపై పగులగొట్టుకుని ఉత్సాహంతో పండుగను జరుపుకున్నారు.జిల్లా కేంద్రంలో....జిల్లా కేంద్రంలో హోలీ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుంచే యువతీయువకులు, విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్లు చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు. హోలీ.. హోలీల రంగ హోలీ.. అంటూ చిందులు కూడా వేశారు. పట్టణంలోని పలువురు కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, అధికారులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగలోని రంగుల వలే ప్రజలు ఆనందోత్సవంతో జీవించాలని వారు ఆకాంక్షించారు.





## సురవరం ప్రతాపరెడ్డి

# తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా హోలీ పండుగ

**కూకట్ పల్లి, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో హోలీ పండుగను విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థినులు, విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందంగా హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హోలీ పండుగ హిందూ సంప్రదాయాలలో ప్రత్యేక స్థానం కలిగినది. ప్రహ్లాదుడు భక్తి, హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి కలిగిన విజయాన్ని సూచించే ఈ పండుగ, సత్యంఉధర్మం ఎల్లప్పుడూ గెలుస్తాయనే సందేశాన్ని ఇస్తుంది. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే హోలీ, మనుషుల మధ్య భేదాలను తొలగించి స్నేహం, ప్రేమ, ఐక్యతను పెంపొందించే సామాజిక పండుగగా భావిస్తారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భరత్ మాట్లాడుతూ... యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. "యువశక్తి దేశశక్తి" అనే నినాదంతో విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో ముందుండాలని సూచించారు. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆయన చెప్పినట్లుగా "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్య వరాన్ని బోధత" (లేచి నిలబడి, లక్ష్యం సాధించే వరకు ఆగవద్దు) యువత ధైర్యం, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక బలం, సద్గుణాలు కలిగిన యువతే బలమైన భారతాన్ని నిర్మించగలదని వారు తెలిపారు. హోలీని పర్యావరణానికి అనుకూలంగా, సురక్షితంగా జరుపుకోవాలని, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని, నీటి వృథాను నివారించాలని ఏబీవీపీ యూనిట్ విద్యార్థులకు సూచించింది. ఈ కార్యక్రమంలో ఎబివిపి కార్యకర్తలు, విశ్వవిద్యాలయ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కబ్జాల నుంచి విముక్తి పొందిన కూకట్‌పల్లి

**నల్లచెరువులో కొనసాగుతున్న అభివృద్ధి**

**పనులను పరిశీలించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్**

**కూకట్ పల్లికి కొత్త అందం...**

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా త్వరలో నల్లచెరువు ప్రారంభం**

**కూకట్ పల్లి, మార్చి 3 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గంలోని నల్ల చెరువు అభివృద్ధి కార్యక్రమాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నల్లచెరువును కబ్జాల నుంచి విముక్తి చేసి, అందమైన పార్కుగా తీర్చిదిద్దడం మా కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదౌ ప్రజల హృదయాల్లో మార్పు తీసుకురావడం" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని హైడ్రా అధికారులను ఆదేశించిన ఆయన, పార్కులో నడుస్తున్న పాదచారులతో మమేకమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. "ఇప్పుడు ఈ ప్రదేశం ఎంతో అందంగా మారిందౌ మా పిల్లలు, మనవళ్లు సంతోషంగా గడుపుతున్నారు" అంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు ఈ అభివృద్ధిపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కి, హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేనే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని వారు స్పష్టం చేశారు.బండి రమేష్ మాట్లాడుతూ, హైడ్రా ద్వారా నల్ల చెరువు మాత్రమే కాకుండా రంగదాముని చెరువు, సున్నం చెరువు, బోయిన్ చెరువులను కూడా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. ఎఫ్టీఎల్ బాధితులు తమ సమస్యలను వివరించగా, సరైన పత్రాలు సమర్పించిన టిడిఆర్ జారీ చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. "ప్రజల పక్షాన నిలబడటం కాంగ్రెస్ పార్టీ ధర్మంౌ ప్రజల న్యాయం సాధించే వరకు మా పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు. హైదరాబాద్ మహానగర ప్రాంతం కూకట్ పల్లి లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైడ్రా సహకారంతో నల్ల చెరువును కబ్జాల నుంచి కాపాడి, మధ్యలో నీటి సోయగంతో పాటు, ఎఫ్టిఎల్ పరిధిలోని కొంతమంది రైతుల తోడ్పడుతో చుట్టూ పచ్చని, ప్రశాంతమైన వాతావరణాన్ని ప్రజలకు అందించడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె శివ అన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సెక్రటరీ గాలి బాలాజీ, లక్ష్మయ్య, జివిఆర్, శేరి సతీష్ రెడ్డి, దేశాల్, సంజీవరావు, గూడుపు నాగరాజు, సాధు ప్రతాపరెడ్డి, రంగమోహన్, కొండల్ రెడ్డి, రాజేందర్, పిడికిడి గోపాల్ చౌదరి, గోవింద్ గౌడ్, బాబు, కృష్ణ రాజ్ పుత్, మేకల సుదర్శన్, రవీందర్, రవి, వెంకటేష్, శ్రవణ్, వరుణ్, కాంగ్రెస్ పార్టీ లోకల్ నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608